విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 15 సెప్టెంబరు 2024 8 పేజీలు

ఉప్పుటేరుపై రెగ్యులేటర్ నిర్మాణం

- ఆక్రమణలు తొలగించి వెడల్పు చేస్తాం
- బుడమేరు ముంపు సమస్య పరిష్కారానికి కృషి
- మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

విశాలాంధ్ర - కైకలూరు : మండవల్లి, కొల్లేరు వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు.కొల్లేరు ప్రాంతంలో వరద ముంపు గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్, అధికారులతో కలిసి మంత్రి పార్థసారథి పర్యటించారు.అనంతరం పందిరిపల్లిగూడెం లో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో బుడమేరు ముంపునకు మానవ తప్పిదమే కారణమన్నారు. సాగునీటి, కాలువలు, డ్రైన్లలో ప్రతీ సంవత్సరం తూడు, పూడికతీత తొలగించి మరమ్మత్తులు చేయవలసి ఉండగా గత ప్రభుత్వ పాలనలో 5 సంవత్సరాలు ఎటువంటి నిర్వహణ పనులు చేయని కారణంగా ఇటువంటి ఉపద్రవం సంబవించిందన్నారు.మీరు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని, కొల్లేరు ముంపునకు శాశ్వత పరిష్కారం అందిస్తామన్నారు. ఉప్పుటేరు పై ఉన్న ఆక్రమణలు తొలగించి మరింత వెడల్పు చేస్తామని, ప్రతీ సంవత్సరం గుర్రపుడెక్క,తూడు,కిక్కస ను తొలగించి నీటి ప్రవాహం సజావుగా సాగేలా చూస్తామన్నారు. ఉప్పుటేరు పై రెగ్యులేటర్ నిర్మాణానికి నిపుణులతో చర్చించి సాధ్యాసాధ్యాలు పరిశీలించి, రెగ్యులేటర్ నిర్మాణానికి కృషిచేస్తామన్నారు. కొల్లేరు ప్రాంతాల్లోని గ్రామాలలో త్రాగునీటి ప్రతీ గ్రామంలోనూ మంచినీటి చెరువులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తామన్నారు.వరదలలో నష్టపోయిన ప్రతీ ఒక్కరికి పరిహారం అందిస్తామన్నారు. కొల్లేరు ప్రాంతం ఒక్క పూరిల్లు కూడా లేకుండా అర్హులైన ప్రతీ పేదవాడికి పక్కా గృహాన్ని అందిస్తామని మంత్రి చెప్పారు. వరదలలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు పరిహారం అందించే విషయంలో ఉదారంగా వ్యవహరించాలన్నారు. కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరు ముంపునకు శాశ్వత పరిష్కారం చేయవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరడం జరిగిందన్నారు. ఉప్పుటేరుపై రెగ్యులేటర్ నిర్మాణానికి కృషిచేస్తానని ముఖ్యమంత్రి తెలిపారన్నారు. కొల్లేరు నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలు తొలగించి ఉప్పుటేరు ను వెడల్పు చేసి నీరు సజావుగా పారేలా చేస్తామన్నారు. జిల్లాలో వరద బాధితులకు 25 కేజీలు చొప్పున 4 వేల బియ్యం బస్తాలు అందగా , కొల్లేరు ప్రాంతంలో వరద తీవ్రతను పరిశీలించి జిల్లా యంత్రాంగం వాటిలో 3 వేలు బియ్యం బస్తాలను కొల్లేరులోని వరద ముంపు గ్రామాలకు కేటాయించారన్నారు.ప్రస్తుత సమయంలో కాచి, వడబోసిన నీటిని మాత్రమే తాగాలని, వరదలు తగ్గిన తరువాత ముంపు గ్రామాలలో వైద్య శిబిరాలు ▶మిగతా 2లో..

17 నుంచి స్వచ్ఛతాహి సేవా

కలెక్టర్ షన్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 17 నుంచి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు జరుగుతాయని, అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివాస్‌గా జరుపుకోంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో మూడు రకాలు కార్యక్రమాలు జరుగుతాయని, ఈ నెల 17న ప్రారంభో త్సవం ఉంటుందని, 18 నుండి అక్టోబర్ 1 వరకు పలు కార్యక్రమాలు నిర్వహిచనున్నట్ట కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛతాకి భగీదరిలో భాగంగా తల్లి పేరుతో ఒక మొక్కను నాటడం, మెప్మా, డ్వాక్రా, స్వచ్ఛంద సంస్థల ఆధ్వ ర్యంలో స్థానిక స్వచ్ఛతా కార్యక్రమాల పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విద్యుత్, నీటిని ఆదా ప్లాస్టిక్ నిరోధం, తాగు నీటిని క్లోరినేషణ్ చేయడం, ఆరోగ్యకరమైన జీవితం, తదితర అంశాల పై అవగా హన కల్పిస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, పార్క్ లలో గ్రామలో సేల్ఫీ పాయింట్‌లను ఏర్పాటు చేయడం, సాలిడ్ వేస్ట్ భవ నాలకు పెయింటింగ్ చేయడం, అన్ని విద్యా సంస్థలలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించడం స్వచ్ఛ పంచాయత్, వార్డులలో పోటీలు, ర్యాలీలు, మానవ హారం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సంపూర్ణ స్వచ్ఛతా - స్వచ్ఛతా లక్షిత్ కార్యక్రమంలో భాగంగా నీటి నిల్వలు ఉన్న చోట్లను గుర్తించి బ్లీచింగ్ చల్లడం, ఘన వ్యర్థాలను తరలించడం, పార్కుల, డ్రైనేజ్, రహదారుల, విద్యా సంస్థల, వాణిజ్య సముదాయాల క్లీనింగ్, పబ్లిక్ స్థలాల్లో సుందరీకరణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సఫాయి మిత్ర సురక్ష శివిర్ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య సేవలు, పారిశుధ్య పని వారిని గుర్తించి పిపిఈ కిట్లను, ప్రభుత్వ పథకాలను అందించడం, బాలల సురక్షా కార్యక్రమాలు, వాక్సినేషన్ డ్రైవ్, పోషకాహార పంపిణీ, హెల్త్ ఇన్సురెన్సు నమోదుకు సహకారం, స్కిల్ డెవలప్మెంట్ వర్క్ షాప్స్, ఆఖరున సన్మాన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమాలు అన్ని మండల కేం ద్రాల్లో, మున్సిపాలిటీలలో, నియోజక వర్గం పరిధిలో జరుగుతాయని, ప్రజా

ఉద్యోగ, ఉపాధ్యాయులు

తలచుకుంటే ఏదైనా సాధ్యమే...

- చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వార్షికోత్సవంలో మంత్రి వాసంశెట్టి సుభాష్

విశాలాంధ్ర - కాకినాడ : చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సప్తమ వార్షికోత్సవం సందర్భంగా చేయూత వ్యవస్థాపక అధ్యక్షులు మొండి రవికుమార్ అధ్యక్షతన స్థానిక సూర్యకళామందిర్‌లో శనివారం ఆత్మీయ సమావేశం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖా మాత్యులు వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యా యులు తలచుకుంటే ఏదైనా సాధ్యమేనని మరోసారి నిరూపించడం కళ్ళారా చూస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి సహకరిస్తూ ఎంతో మంది అభాగ్యుల జీవితాలలో వెలుగులు నింపుతున్న చేయూత సంస్థ సేవలు వెలకట్టలేనివని కితాబిచ్చారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ ఉవ్వెత్తున సిపిఎస్ ఉద్యమాన్ని నడిపించిన ఉద్యోగ, ఉపాధ్యాయులు తాము పేద ప్రజలు జీవితాలలో వెలుగులు కూడా నింపగలమని నిరూపిస్తూ 7 సంవత్సరాలుగా వెలకట్టలేని సేవలను రాష్ట్ర ప్రజలకు అందించడం చూస్తుంటే భవిష్యత్తులో ఈ చేయూత సంస్థ మరెన్నో ఉన్నత లక్ష్యాలను సాధించి కొన్ని లక్షలమంది అభాగ్యులకు అండగా నిలు స్తుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ సంస్థను స్థాపించిన మొండి రవి కుమార్, ఎమ్ఏ అలీమ్, చింతా నారాయణ మూర్తి, షేక్ వల్లీ భాషా, ఇతర కార్యవర్గ సభ్యులను అభినందించారు. నిత్యాన్నదానానికి సహకరిస్తున్న ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్లు ఎన్ శృతి రెడ్డి, ఎన్ సుగుణా రెడ్డిలు హాజరై చేయూత భవన్‌లో చిన్నారులకు తమ విద్యా సంస్థలలో ఉచిత విద్యను అందిస్తామని తెలియజేశారు. ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మాజీ పిఠాపురం శాసన సభ్యులు వర్మ, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, జనసేన కాకినాడ సిటీ అధ్య క్షులు తోట సుధీర్ ఎపిజెఏసి రాష్ట్ర చైర్మన్ శివారెడ్డి, ఎపిఎన్‌జిఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురుషోత్తమ నాయుడు, ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్ సాయి శ్రీనివాస్, పిఇటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు లంక జార్జి, ఎపిఎన్‌జిఓ వెస్ట్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు కె విద్యా సాగర్, ఎన్‌జిఓ రాష్ట్ర నాయకులు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు జి రామ్మోహన్ కార్యదర్శి కృష్ణ ఎపిసిపిఎస్‌ఇఎ రాష్ట్ర పూర్వపు అధ్యక్షులు రొంగల అప్పలరాజు ప్రధాన కార్యదర్శి సిఎమ్ దాస్‌ల చేతుల మీదుగా 7 మండలాల భవిత సెంటర్‌లకు లక్షా యాభై వేల రూపా యల విలువగల స్పీచ్ థెరపీ మెషీన్‌లు అందజేశారు. విభిన్న ప్రతిభావంతులకు ఆర్థిక సహాయం చేసారు. వీల్ చైర్లు అందించారు. వైద్యానికి చేయూతలో భాగంగా కొంతమంది లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించారు. విద్యకు చేయూతలో భాగంగా ఆరుగురు విద్యార్థులకు ▶మిగతా 2లో

అశోక్ మృతికి సీపీఐ సంతాపం...

విశాలాంధ్ర - కామవరపు కోట : చింతలపూడి నియోజకవర్గ వైసీపీ నాయకుడు చింతలపూడి మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్ మృతికి సీపీఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు, సహాయ కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు శనివారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. అశోక్ శ్రీనివాస్ మృతికి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు కరేటి నరసింహులు, గుద్దేటి సత్యనారాయణ,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు చాల మాల శ్రీనివాసరావు, యమండ్ర స్వామి దాసు, ఏఐటీయూసీ నాయకులు మీసుగుల దుర్గారావు,భూ పోరాట ఉద్యమ నాయకులు సత్యనారాయణ, ప్రజానాట్యమండలి గాయకుడు ఏసుపాదం, అశోక్ మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అశోక్ మృతి తీరని లోటు..

లింగపాలెం: వైసీపీ నాయకుడు, మాజీ మార్కెట్ చైర్మన్ మేడవరపు అశోక్ మృతి తీరని లోటని లింగపాలెం మండల పరిషత్తు అధ్యక్షురాలు ముసునూరి వెంకటలక్ష్మి,మట్టా సురేష్, కర్లపూడి ఝాన్సీ,లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్, సీనియర్ వైసీపీ నాయకుడు ముసునూరి వెంకటేశ్వరరావు తీవ్ర సంతాపం తెలిపారు. చిన్న వయసులో రాజకీయాలలో వచ్చి ఒక దిగ్గజ ముల ఎదిగారని వీరు కొనియాడారు. ఈయన మృతి రాజకీయాలకు తీరని లోటని అన్నారు. ఈయన ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు.

మృత దేహంతో ధర్నా..

విశాలాంధ్ర- పాలకోడేరు: మండల కేంద్రమైన పాలకోడేరులో స్మశానవాటిక దారి వివాదంపై నిరసన తెలియజేస్తూ ఒక సామాజిక వర్గానికి చెందిన వారు మృతదేహంతో ధర్నా చేశారు. వివరాల్లోకి వెళితే పాలకోడేరు గ్రామంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ సంబంధించిన స్మశాన వాటికకు దారి లేకపోవడంతో గతంలో దానికోసం ఆ సామాజిక వర్గాల వారు ఆందోళన చేపట్టడంతో తాత్కాలిక పరిష్కార మార్గాన్ని రెవెన్యూ అధికారులు చూపించారు. శనివారం అనారోగ్యంతో ఆ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మరణించగా వేరే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఆ దారి గుండా మృతదేహాన్ని తీసుకెళ్లడానికి వీలులేదని అడ్డంగా బరకాన్ని కట్టేయడంతో మృతి చెందిన బంధువులు, ప్రజలు మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి తమకు న్యాయం చేసి స్మశాన వాటికకు దారి చూపేవరకు మృత దేహాన్ని రోడ్డుపై తీయమంటూ ధర్నాకు దిగారు. దీంతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తత చోటుచేసుకుంది.ఈ విషయం పోలీసులకు చేరడంతో పోలీసుల రంగ ప్రవేశం చేసి ధర్నా చేస్తున్న వారికి సర్ది చెప్పి తాత్కాలిక పరిష్కారంతో మృత దేహాన్ని దగ్గరుండి స్మశాన రహదారికి అడ్డం తొలగించి స్మశానికి తీసుకెళ్లే మార్గం చూపారు. అంతేకాకుండా త్వరలో ఈ సమస్య శాశ్వతంగా పరిష్కరించడానికి ఉన్నతస్థాయి అధికారులతోనూ,గ్రామ పెద్దలతోను చర్చించి ఎవరికి ఏ విధమైన ఇబ్బంది లేకుండా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఇరు వర్గాల వారు తన ఆందోళన విరమించారు.ఈ ఆందోళన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్ఐ హరిబాబు తమ సిబ్బందితో పహారా నిర్వహించారు.

దివ్యాంగురాలిపై దాడి

మదర్ థెరిస్సా దివ్యాంగుల సంక్షేమ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర - నరసాపురం : మండలంలోని మల్లవరం పెదలంక గ్రామానికి చెందిన కుసుమ విజయ నిర్మల దివ్యాంగురాలు పై అదే గ్రామానికి చెందిన కొంతమంది దాడి చేశారు. ఈ దాడిలో గాయపడిన నిర్మల నర్సాపురం రూరల్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆమెను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఇప్పటికి మూడు రోజులు గడిచిన వారి మీద ఎటువంటి యాక్షన్ తీసుకోకపోవడంతో దివ్యాంగురాలికి న్యాయం జరగాలని నరసాపురం నియోజకవర్గ మదర్ థెరిస్సా దివ్యాంగుల సంక్షేమ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు నుంచి స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి రురల్ స్టేషన్ దగ్గర బైఠాయించారు రూరల్ ఎస్సై దోషులను అరెస్ట్ చేసి మీకు న్యాయం చేస్తానని చెప్పడంతో ధర్నా విరమించారు . ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి దివ్యాంగులు పాల్గొన్నారు.

రెగ్యులేటర్ నిర్మాణం

(1పేజీ తరువాయి)

ఏర్పాటు చేస్తామన్నారు. కొల్లేరు ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు ప్రతీ గ్రామంలో మంచినీటి చెరువులు ఏర్పాటుచేస్తామన్నారు. కొల్లేరు ప్రాంతాల్లోని వరద బాధితులకు నిత్యావసర సరుకులు, తాగునీటిని , పశువులకు 50 టన్నుల మేతను అందించామన్నారు. జిల్లా అటవీ శాఖాధికారి రవిశంకర్ మాట్లాడుతూ ఉప్పుటేరు 15 క్యూసెక్కుల నీటి విడుదల సామర్థ్యంతో నిర్మించారని, కానీ ప్రస్తుతం 6 వేల క్యూసెక్కులు మాత్రమే విడుదల జరుగుతున్నదన్నారు.నీటి విడుదల సామర్థ్యాన్ని 20 వేళా క్యూసెక్కులకు పెంచితే కొల్లేరు ప్రాంతంలో ముంపు సమస్య తలెత్తదని చెప్పారు. అనంతరం వరద బాధితులకు నిత్యావసర సరుకులను మంత్రి పార్థసారథి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్డీఓ ఎస్.కె. ఖాజావలి, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుతులు పాల్గొన్నారు.

తలచుకుంటే ఏదైనా సాధ్యమే...

(1పేజీ తరువాయి)

చెకులు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశానికి వెన్నుముక నిలిచే ఆదర్శ రైతులను, దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికులను మరియు ఉత్తమ ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న రాష్ట్రవ్యాప్తంగా గల అనేక మంది ఆదర్శ ఉపాధ్యాయులను, సామాజిక సేవాకారులను ఘనంగా సత్కరించారు. కాకినాడ జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినీల్, కోనసీమ జిల్లా సైన్స్ అధికారి మరియు వ్యాఖ్యాత జివి సుబ్రహ్మణ్యం, కాకినాడ జిల్లా చేయూత అధ్యక్షురాలు సురభి శారద, చింతా పవన్ కళ్యాణ్, కర్రి వీర శివ, తోట స్వామి, ఇ వెంకన్న,మాధవ్, అంగర లక్ష్మి, తేజస్వి, దేగల లక్ష్మి, ఝాన్సీ, సత్యకీర్తి, చక్రి, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ మద్దిపాటికి ఎమ్మెల్యే రోషన్ కుమార్ పరామర్శ

విశాలాంధ్ర - కామవరపుకోట : కామవరపుకోట మండలం మాజీ ఎంపీపీ మద్దిపోటి నాగేశ్వరరావు ఇటీవల కారు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సంగతి విధితమే. చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ శనివారం మద్ది పోటి వారి గూడెంలో నాగేశ్వరరావు స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులు కోనేరు వెంకట సుబ్బారావు, ఘంటా సుధీర్ బాబు,వేములు శ్రీనివాసరావు, నెక్కలపు సూర్యనారాయణ, ఏలూరిహరి,సూతిరాటాలు పాల్గొన్నారు.

ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

- 566 మంది ఎంపిక....
- నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ మరో ముం దడుగు వేసి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువ కుల కోసం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జాబ్ మేళాను ఏలూరులో గిరిజన భవన్ లో నిర్వహించారు. 1226 మంది హాజరుకాగా 566 మంది ఎంపికైనారు.ఎంపికైన వారికి యంపి పుట్టా మహేష్ కుమార్ నియామకపత్రాలు అందచేశారు. తొలుత ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభిం చారు. అనంతరం జాబ్ మేళాను ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న యువతీ యువకుల కోసం వారి నైపుణ్యాల ప్రకారం శని వారం 11 కంపెనీలు వచ్చాయన్నారు. నైపుణ్యం లేని అభ్యర్థుల వలన కంపెనీలు ఇబ్బందులు పడు తున్నాయన్నారు. ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తమపై ఉందని ఎంపీ అన్నారు. స్కిల్స్ నేర్చుకో వాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. కంపె నీలు లాభాల కోసం పనిచేస్తాయి నైపుణ్యం గల యువత కోసం చూస్తున్నాయి. వచ్చే రోజుల్లో మరిన్ని కంపెనీలు తెస్తామన్నారు. రెజ్యూమ్‌లు పంపినంత మాత్రాన ఉద్యోగాలు రావని, సంబంధిత విధాగంలో నైపుణ్యత పెంచుకోవాలన్నారు. వచ్చే రోజుల్లో పెద్ద ఐటి కంపెనీలు తీసుకు వస్తామన్నారు. అందరికీ ఉద్యోగాల కల్పనే తన ధ్యేయమన్నారు. ఏలూరు కు పెద్దఎత్తున పరిశ్రమలు తెస్తానన్నారు. స్కిల్ సెన్సెస్ చేయిస్తానన్నారు.స్కిల్ ఇంక్యుబేషన్ సెంటర్ తీసుకు వస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరికి కూడా ఉద్యోగాలు వచ్చే వరకు స్థానిక యువతీ యువకులకు ఒక అన్నగా ఎల్ల ప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కొట్రు బాబు, మాగంటి హేమసుందర్, ముమ్మిడి చింతయ్య, నందిగం బాబి,కరణం పెద్ది రాజు, దాసరి అంజనేయులుస్థానిక కూటమి నాయ కులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. నిర్వాహకులు ఊహించిన దానికి మించి వేలాదిగా ఉద్యోగాల కోసం తరలి వచ్చారు.

లోకదాలతో సత్వర న్యాయం

విశాలాంధ్ర - కైకలూరు : ఇరుపక్షాల కక్షిదారులకు లోకదాలతో ద్వారా సత్వర న్యాయం లభిస్తుందని సీనియర్ సివిల్ జడ్జ్,మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ వి.వి.ఎన్. వి.లక్ష్మి సూచించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి లక్ష్మి మాట్లాడుతూ దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న కేసులకు రాజీమార్గం ద్వారా న్యాయం జరుగుతుం దన్నారు. క్షణికావేశంలో ఒకరిపై ఒకరు నమోదు చేసుకున్న కేసుల్లో రాజీ చేసుకునేందుకు లోక దాలత్ సులువైన మార్గ మన్నారు. రాజీ పడదగ్గ కేసుల్లో ఇరుపక్షాల కక్షి దారుల ఆమోదం మేరకే రాజీ చేస్తారని అన్నారు. బాల కార్మికుల నివారణ గురించి , పిల్లలు విద్య హక్కులు గురించి తెలియ జేశారు. సీనియర్ న్యాయవాది వద్దాని శ్రీరామచంద్రమూర్తి, ప్యానెల్ న్యాయ వాది పి పవన్ కాంత్, పి.ప్రసన్న కుమార్, అడ్డగర్ల రాంబాబు, జితేంద్ర, శ్రావణి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ పిఎల్‌విలు పాల్గొన్నారు.

కిడ్నీ మార్పు చేయకుండా

వైద్యసేవలు చరిత్రలోనే అరుదు...

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : కిడ్నీ వ్యాధితో భాదపడుతున్న వ్యక్తికి కిడ్నీ మార్పు చేయకుండా వైద్య సేవలు అందించడం చరిత్రలోనే అరుదని, అటువంటి ఘనత మన భీమవరం ఆడపడుచు సాధించడం గర్వించదగ్గ విషయమని మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బోండా రాంబాబు,కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్, పీఆర్వో భట్టిప్రోలు శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఇటీవలే కిడ్నీ మార్పు చేయకుండా ట్రీటుమెంట్ తో నయం చేసి సదురు థీసిస్ ను ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన "ఫ్రాంటియర్స్ ఇన్ నెఫ్రోలోజి బుక్" లో మన ఇండియా తరుపున మొట్టమొదటి సారిగా ప్రచురించి కీర్తి పొందిన భీమవరం పట్టణ ప్రముఖులు కార్మూరి పెరుమాళ్లు గుప్తా కుమార్తె డా పి రేఖ (ఏఐజి- హైదరాబాద్)ను మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ ఇటువంటి ఘనత సాధించడం కొంతమందికే సాధ్యమవుతుందని,ఇటువంటి ట్రేట్ మెంట్స్ చేసి మరెంతో ఉన్నతస్థాయికి చేరుకోవాలని అన్నారు."ఫ్రాంటియర్స్ ఇన్ నెఫ్రోలోజి బుక్" లో ప్రచురించబడటం ఎంతో గర్వకారణమని అన్నారు.సత్కార గ్రహీత డా రేఖ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధితో భాదపడుతున్న వ్యక్తి ఎన్నో ఆసుపత్రిలకు తిరిగి మావద్దకు వచ్చారని, ఇండియాలోనే ఇది రెండో ట్రీట్ మెంట్ అని, కిడ్నీ మార్పు చేయకుండా వైద్య సేవలు అందించి పూర్తిగా నయం చేశామని, ఇటువంటి ట్రేట్ మెంట్ వైద్యసేవలు అరుదుగా వస్తాయని,ఇలా చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. డా రేఖను మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులు సత్కరించారు. కార్య క్రమంలో డాక్టర్ కారుమూరి ఉదయ్ మాధవ్, కార్మూరి సత్యనారాయణ మూర్తి, కార్మూరి పెరుమాళ్లు గుప్తా,కార్మూరి బదిరీనాథ్, కార్మూరి కిరణ్ , జూలూరి రాజా, కురిశేటి నాని, కోట్లనాని,కొత్త శ్రీనివాస్, జూలూరి రాజా, మానేపల్లి వెంకన్న బాబు, బాయ్స్ శ్రీనివాస్,కంచర్ల భాస్కరరావు గుప్తా,కనగర్ల కిషోర్, రవి చిన్నారావు, కురిశెట్టి నాని, సంకా బాబు, పులవర్తి రామకృష్ణ,గాదే నాగేశ్వరావు, బొండాడ బంగారాజు, మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కళ్ల చెరువులో అశోక్ అంత్యక్రియలు..

విశాలాంధ్ర - కామవరపుకోట : చింతలపూడి మార్కెట్ కమిటీ మాజీ ఏఎంసీ చైర్మన్ -మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామ చంద్రరావు బావ మరిది మేడ వరపు అశోక్ శ్రీనివాస్ అం త్యక్రియలు శనివారం ఆయన స్వగ్రామమైన కళ్ళచెరువులో నిర్వహించారు.మాజీ మంత్రివర్యులు రఘువీరారెడ్డి, వైసిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు, కెవిపి రామచంద్రరావులతో పాటు వేలాది మంది అశోక్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్, మాజీ మంత్రి పిల్లి సుభాష్ చంద్ర బోస్, రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్, చింతల పూడి మాజీ ఎమ్మెల్యేలు ఘంటా మురళి రామకృష్ణ, మద్దాల రాజేష్ అశోక్ పార్థీవ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. చింతలపూడి నియోజక వర్గంలోని అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అశోక్ పార్థివ మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మల్లేశ్వరం గ్రామంలో అన్న సమారాధన

విశాలాంధ్ర - పెరవలి : మండలంలోని మల్లేశ్వరం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా శనివారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాలైన పిండి వంటలతో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈకార్య క్రమానికి మల్లేశ్వరం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరై వినాయ కుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.

శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే ఉపేక్షించం

ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

విశాలాంధ్ర - పెదవేగి : అన్యాయాలు అక్రమాలు చేస్తూ, ప్రశ్నించిన బాధితుల మీదే తప్పుడు కేసులు పెట్టీ వేధించిన వైసిపి నాయకులు, వారికి సహకరించిన ఆనాటి అధికారులు నేడు ప్రజల ముందు చరిత్ర హీనులుగా మిగిలిపోయారని, ప్రజల శాంతియుత జీవనానికి భగ్నం కలిగిస్తూ, శాంతి భద్రతల విషయంలో ఎవరైనా ఆటంకం కలిగిస్తే ఉపేక్షించవద్దని పోలీస్ అధికారులకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు.ఇటీవల పెదవేగి సర్కిల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వరరావు శనివారం ఉదయం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను మర్యాదపూర్వకం కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కృష్ణా జిల్లాకు చెందిన పలువురు రైతులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నీ కలిసి ఇటీవల వచ్చిన వరదల వల్ల పెదపాడు మండలంలోని తమ పంట పొలాలు నీట మునిగి నష్టపోయామని, ప్రభుత్వ నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "గత వైసిపి 5ఏళ్ల పాలనలో దెందులూరు నియోజకవర్గంలో యధేచ్ఛగా వైసిపి నాయకులు అన్యాయాలు, అక్రమాలు, దాడులు చేస్తూ ప్రశ్నించినందుకు ఎంతో మంది బాధితుల మీదే తిరిగి తప్పుడు కేసులు పెట్టీ వేధించారని, అటువంటి రాక్షస నాయకులకు ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పారని అన్నారు. అటువంటి వైసిపి నాయకుల అక్రమాలకు అండగా నిలిచిన పోలీసులు కూడా నేడు శాఖాపరమైన విచారణ ఎదుర్కొని ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలో ఎక్కడ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, ప్రజల శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కలిగించిన ఉపేక్షించబోమని దెందులూరు ప్రభాకర్ తెలిపారు. వరదల వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు),లావేటి శ్రీనివాస్, బొప్పన సుధా, నంబూరి నాగరాజు,పార్టీ నాయకులు తాతా సత్యనారాయణ సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

నీటి ఎద్దడి వాస్తవమే

- చెరువులు, కాలువలలో ఉన్న ఆక్రమణలను తొలగిస్తాం..
- ఇరిగేషన్ ఇన్‌చార్జ్ ఎస్.ఇ వేదప్రకాష్

విశాలాంధ్ర కథనానికి స్పందన....

విశాలాంధ్ర - లింగపాలెం : ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉన్న చెరువులు,కాలువలు ఆక్రమణలకు గురవటంవల్ల నీటి ఎద్దడి తల ఎత్తటం వాస్తవమేనని ఏలూరు జిల్లా ఇరిగేషన్ ఇంచార్జ్ ఎస్.ఇ వేదప్రకాష్ అన్నారు.చెరువులు, కాలువలు ఆక్రమణలు గురవుతున్నాయని వీటిని తొలగించకపోవడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను విశాలాంధ్ర వెలుగులోకి తెచ్చిన సంఘటనపై ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించారు.ఇవి ఆక్రమణల బారిన పడుతున్నాయనేది వాస్తవమేనని అంగీకరించారు. చెరువులు,కాలువలు ఆక్రమణలకు గురవటం వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గి ఆయకట్టు భూములకు నీరు అందటమే కాక, తాగునీటి సమస్య కూడా తలెత్తుతుందని అంగీకరించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఆక్రమణ తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆక్రమాలను తొలగించటాన్ని యజ్ఞంలా చేపట్టాలని తెలిపారు. దీనికి ప్రజలు,పంచాయతీ, రెవెన్యూ, పోలీసులు ఉమ్మడిగా పనిచేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఆయుక ట్టు రైతులు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పురస్కరించుకొని జిల్లాలో 200 చెరువులలో ఆక్రమణ లు తొలగించామని ఇరిగేషన్ ఎస్ఇ వివరించారు. శతాబ్దాల కాలంగా నిర్మించిన చెరువులను, కాలవలను రక్షించుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఈయన అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వీటి ఆక్రమణలకు సంబంధించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తున్నట్లు వెల్లడించారు. న్యాయస్థానం ఆదేశాల మేర 2011 లో వచ్చిన జీవో నెంబర్188ను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చెరువులు, కాలువలోని ఆక్రమణలు తొలగించే ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తామని ఎస్.ఈ పేర్కొన్నారు. వీటిని తొలగించేందుకు రైతులను,ప్రజలను భాగస్వాములు చేస్తామని దీనికోసం కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.గ్రామాల వారీగా ఆక్రమణలు గుర్తిస్తున్నట్లు ఈయన వెల్లడించారు.

15వ వార్షిక చవితి వేడుకలు

నేడు అఖండ అన్న సమారాధన

విశాలాంధ్ర - కైకలూరు : కరగట్టును కరుణించవయ్యా గణపయ్య అంటూ భక్తులు పూజలు చేస్తున్నారు.నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు పట్ట ణంలోని వైయస్సార్ నగర్ కరగట్టు నందు నిర్వహిస్తున్న శ్రీ ఆది వినాయక స్వామివారి 15వ వార్షిక చవితి మహోత్సవములు నవరాత్రుల పూజలు కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా చేశారు. వినాయక చవితి మొదలుకుని ప్రత్యేక పూజలతో పాటు కోలాట ప్రదర్శన, కూచిపూడి భరతనాట్య ప్రదర్శన, మ్యాజిక్ షో , వినోద భరితమైన సినిమాలు, ఆటల పోటీలు జరిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 15సంవత్సరాలుగా శ్రీ ఆది వినాయక స్వామి వార్షిక చవితి మహోత్సవములు ఘనంగా నిర్వహించి దాతల సహ కారంతో అన్న దానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు అఖండ అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు తెలి పారు. కావున భక్తులందరూ విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కమిటీ సభ్యులు కోరారు.

వరద బాధితులకు రూ.లక్ష సాయం

విశాలాంధ్ర - తణుకు : విజయవాడ వరద బాధితుల సహాయ నిధికి రాష్ట్ర వీవర్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వావిలాల సరళాదేవి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు తణుకు క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణకు వావిలాల సరళాదేవి రూ. 50వేలు, కుటుంబ సభ్యులు రూ. 30వేలు,స్వర్ణ క్లబ్ మెంబర్స్ రూ.20 వేల మొత్తం రూ 1లక్ష సరళాదేవి దంపతులు అందించారు. ఈ కార్యక్రమంలో వావిలాల వెంకట రమేష్, బూరుగుపల్లి శేషారావు,మైత్రి సతీష్,కొత్త శ్యామల, బత్తుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తణుకు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సప్ప బలరాం, లైన్ మెంబర్స్ చేతుల మీదుగా రూ.50 వేల విరా ళం అందించారు. క్లబ్ నాయకులు దామెర రంగారావు, కడియాల సూర్య నారాయణ, చీకటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం అందజేత

విశాలాంధ్ర - ఉంగుటూరు : విజయవాడ వరద బాధితులకు ఉంగుటూరు మండలం నాచుగుంట శివారు కొత్త గూడెం మెరిసి మిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సహకారం అందించారు. మెర్సీ మిషన్ వెల్ఫేర్ సొసైటీ వారు విజయవాడ లో వరద నీటిలోనే ఇంటింటికి వెళ్లి బకెట్, మగ్గు, ఫినాయిల్, దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ ఏ. విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్ర మాల్లో మెర్సీ మిషన్ వెల్ఫేర్ సొసైటీ ముందుంటుందని పాస్టర్ విజయ్ కుమార్ తెలిపారు.

ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర -భీమవరం: మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో యువ ఇంజనీర్లు జాతి నిర్మాణంలో భాగం పంచుకో వాలని ఎలక్ట్రిసిటీ ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. డిఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఇంజనీర్స్ డే వేడుకలను పురస్కరించుకుని మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మోక్షగుండం ప్రపంచ దేశాల్లోనే ఇండియా ఖ్యా తిని ఇనుమడింప చేశారని ఆయన స్ఫూర్తి ప్రదాతని కొనియా డారు. దేశంలో అద్భుతమైన ప్రాజెక్టులకు ఆయన అంకురార్పణ చేశారని ఆయన కొనియాడారు. ఇంజనీరింగ్ రంగాల్లో అభి వృద్ధి, కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ట్రాన్స్‌ఫార్మర్లు పనితీరు, సోలార్ సూర్య ఘర్ ప్రాముఖ్యత తదితర అంశాలను ఆయన విద్యార్థులకు వివరించారు. తొలుత మోక్షగుండం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతి థిని ఘనంగా సత్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మెకానికల్ హెచ్ ఓ డి డాక్టర్ హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి జడ్పిహెచ్ స్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలలో కోకో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, అథ్లెటిక్స్ అండర్ 14,17 బాల బాలికల విభాగాల్లో దేవరపల్లి భాష్యం స్కూలుకు చెందిన 35 మంది విద్యార్థులు ప్రతిభ కనబరచి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ పి పేరయ్య నాయుడు తెలియజేసారు. ఎంపికైన విద్యార్థులను శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు జె. దుర్గా ప్రసాద్, ఎస్ మంజులను భాష్యం జోనల్ ఇంచార్జ్ వి ఆంజనేయులు అభినందించారు.

ఆటోనగర్ కమిటీపై ప్రచారం అవాస్తవం

ఖండించిన అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు

విశాలాంధ్ర - ఏలూరు : ఏలూరు టౌన్ ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మీడియా సమావేశం ఆటోనగర్ అసోసియేషన్ ఆఫీస్‌లో నిర్వహించారు..ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు అరుణ తార నాగేశ్వర రావు మాట్లాడుతూ కొంతమంది కుట్రపూరితంగా, దురుద్దేశంగా అసోసియేషన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వాటిని తీవ్రంగా ఖండిస్తూ నిజాలను సభ్యులకు,ప్రజలకు తెలియజేసేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ఆటోనగర్లో కొంతకాలంగా దొంగతనాలు జరుగుతున్నాయని ఒక దొంగతనంలో మరకాల దినేష్ అనే వ్యక్తి దొంగిలించిన వస్తువులతో పట్టుబడగా, అతని తండ్రి మరకాల మురళి అసోసియేషన్ ను ఆశ్రయించి తన కొడుకు తాగిన మైకంలో తప్పు చేశాడని తనని క్షమించి వదిలి వేయమని,అతనిని పోలీసులకు అప్పగిస్తే తన పరువు,తన కుటుంబం పరువు పోతుందని, దొంగిలించిన వస్తువుల సొమ్ము తాను చెల్లిస్తామని ప్రాధేయపడడంతో, వస్తువులు యజమానులతో మాట్లాడి వారిని ఒప్పించి దినేష్ పై పోలీసు కేసు లేకుండా మరకాల మురళికి సహాయం చేశామని గుర్తు చేశారు. తర్వాత కాలంలో చిన్న,చిన్న దొంగతనాలు జరుగుతున్నాయి, ఈ నేపథ్యంలో ఆగస్టు 19వ తేదీ ఆటోనగర్ ఏ బిట్ లోని మంతెన వెంకటేశ్వరరావు షెడ్డు నందు విజయవాడ నుండి కొనుగోలు చేసి తీసుకువచ్చిన లారీ డిస్కులు దొంగిలించ బడ్డాయి. వాటిని యజమానులు ఎవరు దొంగిలించారు అని విచారించగా అల్లూరి సీతారామరాజు స్టేడియం వద్ద గల పాత ఇనుప సామాను అమ్మే వలీ దగ్గర దొరికినవి. వాటిని ఎవరు అమ్మారని యజమానులు ప్రశ్నించగా ఆటోనగర్ నుండి ఇద్దరు పెయింటర్లు టాటా ఇండిగో సిల్వర్ కలర్ కారులో తీసుకువచ్చి తనకు అమ్మారని చెప్పడంతో, వారు ఆటోనగర్ లో విచారించగా మరకాల మురళి రెండవ కుమారుడు, గతంలో దొంగతనాలు చేసిన మరకాల దినేష్ ఈ దొంగతనం చేసినట్లుగా అతని వద్ద వస్తువులు కొన్న వలి గుర్తించాడు నాకు ఈ సమాచారం తెలిసి వెంకటేశ్వరరావు షెడ్డు వద్దకు వెళ్ళేటప్పటికి, దొంగతనం చేసిన దినేష్ ను అక్కడున్న కొంతమంది ఇంకా ఏమేమి దొంగతనం చేశావో చెప్పమని ఫ్యాన్ బెల్టుతో కొట్టబోతుంటే నేను వారిని ఆగమని గద్దించి,అక్కడే ఉన్న మరకాల దినేష్ అన్న మరకాల మహేష్ ని ఇతను ఇంకా దొంగతనాలు మానడా అని ప్రశ్నించాను. ఇంతలో అక్కడికి చేరుకున్న మరకాల దినేష్ తండ్రి మరకాల మురళి జరిగిన తప్పును మన్నించమని దానికి సంబంధించిన వస్తువుల డబ్బులు కడతానని ప్రాధేయపడ్డాడని,దొంగతనం చేసినట్లుగా దినేష్ ఒప్పుకున్నాడు, అతని తండ్రి మురళి సొమ్ము కడతానని అంటున్నాడు కనుక అప్పటికే సమయం మూడు గంటలు దాటిపోవడంతో భోజనం చేసిన తర్వాత మాట్లాడుదాము అందరూ వెళ్లిపొండి అని పంపించివేశాను. నేను సాయంత్రం తిరిగి ఆటోనగర్ వెళ్లేటప్పటికీ మరకాల దినేష్ ముఖమంతా రక్త గాయాలతో,కట్లుతో ఉండడం చూసి మరకాల మహేష్ ని ఇతనికి ఈ దెబ్బలు ఎలా తగిలాయి అని అడుగుగా మా నాన్నగారు, నేను,మా తమ్ముడు కలిసి కొట్టామని, అతని వల్ల మా పరువు పోయిందని,మమ్మల్ని ఆటోనగర్ లో తల ఎత్తుకొనివ్వకుండా చేస్తున్నాడని కోపంతో మేమే కొట్టామండీ అని చెప్పారు. ఇది జరిగిన మరుసటి రోజు 22వ తేదీ ఆటోనగర్ లో గతంలో పదవులు కోల్పోయి,తిరిగి ఎలా అయినా అధికారం కావాలని తాపత్రయపడే కొంతమంది వ్యక్తుల ప్రోత్సాహంతో,ప్రోద్బలంతో మరకాల మురళి అతని కుమారుడితో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎస్సీ,ఎస్టీ కేసును నాపైన మరో కొంతమంది పైన పెట్టించారు. జరిగిన విషయాలకు సంబంధించి దినేష్ మీద దాడి చేయడానికి గాని,నిన్న వాళ్ల ప్రెస్ మీట్ లో చెప్పినట్లుగా వారి దగ్గర నుండి పది లక్షలు అడిగినట్లుగా గాని చెబుతున్న విషయాలు పూర్తిగా అవాస్తవాలు. నిజాలను కప్పిపుచ్చి, అబద్దపు మాటలతో ఆటోనగర్ లో అలజడులు సృష్టించడానికి,ఈ కమిటీని అప్రతిష్ట పాలు చేయడానికి అన్ని రకాల ప్రయత్నాలు మరకాల మురళి,అతని వెనకాల ఉన్న వ్యక్తులు చేస్తున్నారని, పోలీసు దర్యాప్తు జరుగుతున్న నేపథ్యంలో మరకాల మురళి ఆటోనగర్ లో ప్రెస్ మీట్ పెట్టి అసోషియేషన్ పై, అధ్యక్షుడైన నాపై నిందారోపణలు,అబద్ధాలు ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు.

పోలీసు దర్యాప్తులో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని,ఆ తరువాత మరకాల మురళి అతని వెనుకాల ఉన్న వ్యక్తులు చెప్పే అబద్దాలు అన్నీ బట్టబయలు అవుతాయని ఆటోనగర్ లో ఇటువంటి కుట్రలు గతంలో ఎన్నడూ జరగలేదని విచారం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి అడపా సత్యనారాయణ,ఉపాధ్యక్షులు కర్రి ఈశ్వరరావు కమిటీ సభ్యులు సయ్యద్ చోటే, గుమ్మళ్ళ వెంకట సూర్యనారాయణ,సభ్యులు ఉప్పులూరి హేమ శంకర్ మాజీ ఉపాధ్యక్షులు పల్లా అప్పారావు,మాజీ కమిటీ సభ్యులు లావేటి రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతకు జాతీయ లోక్ అదాలత్ దోహదం

న్యాయ విజ్ఞాన సదస్సులో డిఎల్ఎస్ఎ రత్నప్రసాద్

విశాలాంధ్ర - ఏలూరు : సామరస్య ధోరణిలో సమస్యలను పరిష్కరించుకొని మానసిక ప్రశాంతతో జీవించడానికి జాతీయ లోక్ అదాలత్ ఎంతగానో దోహదపడుతుందని జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ తెలి పారు. శనివారం స్థానిక జిల్లాకోర్టులోని న్యాయ సేవాసదన్ భవనంలో జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమానికి ముందు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ ఇతర న్యాయ మూర్తులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా కోర్టులో జాతీయ లోక్ అధా లత్ ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. అనుకోకుండా పరిస్థి తుల ప్రభావం వల్ల కోర్టు కేసుల్లో ఉన్న కక్షిదారులు కేసుల నుండి విముక్తి పొంది సంతోషంతో జీవించడానికి జాతీయ లోక్ అధాలత్ ఎంతగానో దోహదపడుతుందని తెలి పారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఐ. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేయకుండా లోక్ అధాలత్ ద్వారా కేసుల నుండి విముక్తి పొందాలని అన్నారు. అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కె.కె.వి బుల్లి కృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహించిన రెండవ జాతీయ లోక్ అధాలత్ లో కేసుల రాజీ పరిష్కా రంలో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే 5వ స్థానం సాధించిందని ఈరోజు జరుగుతున్న జాతీయ లోక్ అధాలత్ లో దీనికంటే ఇంకా ముందుస్థానం సాధించాలని అన్నారు. బార్ అసోషియేషన్ అధ్యక్షులు కోనే సీతారాం మాట్లాడుతూ రాజీ పడ టం అంటే ప్రశాంతతను కొనితెచ్చుకొనుటయే నన్నారు. లోక్ అధాలత్ లో ఇరుపార్టీల వారు రాజీ పడటం వల్ల ఇద్దరూ గెలిచినట్టేనని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది బి.జె రెడ్డి మాట్లాడుతూ జాతీయ లోక్ అధాలత్ కేసుల పరిష్కారంలో జిల్లా మొదటి స్థానం సాధించాలని అన్నారు. న్యాయ వాది సుబ్బారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కక్షిదారులు వినియోగించు కోవాలని 1995 లో జాతీయ లోక్ అధాలత్ ఏర్పా టు చేసి అనేక కేసులు రాజీ చేసి కేసుల నుండి విముక్తి పొందుతున్నారని తెలిపారు. కార్య క్రమం లో న్యాయమూర్తులు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎస్. వాసుదేవ్, స్పెషల్ జడ్జి ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ ఎండి. అబుతాలిబ్ పర్వేజ్ షేక్, సిఐ డిసిఆర్బి సుబ్బారావు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

దావా సమన్సు

IN THE COURT OF THE HON'BLE V ADDL. DIST. JUDGE :: GUNTUR

O.S. No. 16 / 2017

Between:
Syed Ershad Ahmed and 3 Others ...Plaintiffs
And
Noorjahan Begum and 11 others ...Defendants

To:
D-1:Noorjahan Begum, W/o. Abdul Salam,
D-3:Razia Sulthana, W/o.Abdul Raheem, Both are R/o.H.No.14-4-10, Pension line, Ward No.19, Eluru, West Godavari Dist.

పై నెంబరు దావాను వాదులు డిక్లరేషన్ మరియు ఇతర ప్రయోజనముల కొరకు వేయగా అందులో ప్రతివాదులైన 1 నుండి 7వ వార్డు వారి తరుపున శ్రీ కడియాల శ్రీరాములు అను వకీలు గారి ద్వారా వారి సమాధానము దాఖలుచేసి ఉన్నారు. ఇప్పుడు విచారణ సందర్భంగా సదరు వకీలు గారికి నోటీసు ఇవ్వబోతే ప్రతివాదులైన 1 నుండి 7 వారలు వారి వద్ద నుండి పైలు తీసుకున్నట్లుగా చెప్పియున్నారు. ఆ దరిమిలా శ్రీ కోర్టు వారు ప్రతివాదులైన 1 నుండి 7 వారలకు ఆర్.పి ద్వారా వారి అడ్రసులకు నోటీసు/ సమన్సు పంపగా అవి రిటన్ అయి ఉన్నవి. కావున శ్రీ కోర్టు వారు ప్రతివాదులైన 1నుండి 7 వార్లకు ఈ పేపర్ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయవలెనని విమనగా, సదరు దావా విచారణ నిమిత్తము ది.30-09-2024కి వాయిదా ఉన్నది. కావున వాయిదా రోజున ఉ.గం.10-30ని.లకు ప్రతివాదులైన 1నుండి 7 వార్లు వారి ఆక్షేపణలు తెలుపుకొనుటకు స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తెలుపగలరు. లేనిచో శ్రీ కోర్టు వారు దావాను చట్ట పరిధిలో తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేదీ:30-09-2024

యమ్. అహమ్మద్ షరీఫ్, వాదులు తరుపు న్యాయవాది,
రైలు పేట, సెల్: 9394152228

మణికుమార్‌కు అరుదైన అవార్డు

విశాలాంధ్ర - రాజానగరం : రోడ్డు ప్రమాదల బారిన పడిన వ్యక్తులకు, అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు తమ ఫౌండేషన్ ద్వారా వివిధ సేవలు అందిస్తున్న మణి అన్న బ్లడ్ ఆర్మీ ఫౌండర్ పెంటగట్ల మణికుమార్ ఖాతాలో మరో అరుదైన అవార్డును సొంతం చేసుకున్నారు. మండలంలోని కొండ గుంటూరు గ్రామానికి చెందిన మణి అన్న బ్లడ్ ఆర్మీ ఫౌండర్ పెంటగట్ల మణికుమార్‌కి బెంగుళూరులోని జక్కూరు అంబేద్కర్ సముదాయ భవనంలో సోమరాజులు ఫౌండేషన్ ఫౌండర్ శివరాజు ఆధ్వర్యంలో డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు శనివారం అందుకున్నారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ పెంటగట్ల మణికుమార్ పేదల కోసం దుప్పట్లు పంపిణీ, పిల్లలుకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ, చీరలు పంపిణీ, రక్తదాన కార్యక్రమాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై పోరాడుట, అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్లకు రక్తం ఏర్పాటు చేయుట వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఈ అవార్డు అందించినట్లు చెప్పారు కర్ణాటక విశ్రాంతి కలెక్టర్, బెంగుళూరు హైకోర్టు అడ్వకేట్ రామకృష్ణ, హిమబిందు, మనం ఫౌండషన్ చక్రవర్తి, య్యాంకర్ అర్చన, ఇండియన్ యాక్స్ అవేర్నెస్ వాలంటరి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యంకి సురేష్ బాబు పాల్గొన్నారు.

అంకితభావం ఆమె అభివృద్ధికి మూలం

విశాలాంధ్ర - కొవ్వూరు : రాజకీయాలలో ఒక వ్యక్తి పైకి ఎదగాలంటే ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కోవాలి. ఇదే రాజకీయ రంగం లో మహిళలు నిలదొక్కు కావాలంటే ఎంతో కష్టం తో పాటు పార్టీ పట్ల అంకిత భావం ఎంతో అవసరం. అదే కోవకు తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారి. ఈమె రాజకీయ ప్రస్థానాన్ని ఒకసారి పరిశీలిస్తే ఆమె రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదగారని చెప్పవచ్చు. ఒక గ్రామ సర్పంచ్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పదవి వరకు ఆమె ఎదుగుదల వెనక ఆమె పార్టీకి చేసిన సేవలు ఈ స్థాయికి చేర్చాయని కాంగ్రెస్ పార్టీలోని నాయకుల దగ్గర నుంచి కార్యకర్తల వరకు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2013లో ఆమె గ్రామ సర్పంచ్గా గెలుపొంది రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆపైన ఆమె పార్టీకి అనేక విధాలైన సేవలు అందించి కొవ్వూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే స్థాయికి ఎదిగారు. అరుణ కుమారి కొవ్వూరు నుంచి పోటీ చేస్తూ జిల్లా అధ్యక్షురాలిగా జిల్లా అంతా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీలో చైతన్యం తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు షర్మిల అరుణ్ కుమారిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఏలేశ్వరం లయన్స్ క్లబ్ శాఖ అధ్యక్షులు డాక్టర్ అనసూరి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో స్థానిక సాయి శంకర్ నేత్రాలయం వారిచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రొఫెసర్ ఎన్‌వివిఎస్ఎస్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ ఉచిత కంటి వైద్య చికిత్స శిబిరంలో సుమారు 150 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 50 మంది వృద్ధుల కు ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా 20 మంది వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. వారికి అవసరమైన మందులు వితరణ చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక గురుకుల బాలికల పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. వైస్ గవర్నర్ లయన్ సుబ్బరాజు, ఏలేశ్వరం లయన్స్ క్లబ్ సెక్రెటరీ పూర రాజబాబు, ట్రెజరర్ కప్పల నాగభూషణం, జ్యోతుల శ్రీనివాస్, అలమండ దుర్గాప్రసాద్, సూర్య గోపీ, పూర నాని, అప్పన్న బాబు, తాండూరు రాము, గొల్లపూడి గణేష్, అమృత పిల్లలు హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సునీల్, డెంటల్ డాక్టర్ అప్జల్ ఖాన్ పాల్గొన్నారు.

ఇచ్చిన మాటనిలబెట్టుకున్నారు : ఎమ్మెల్యే జ్యోతుల

విశాలాంధ్ర - జగ్గంపేట : తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. జ్యోతుల నెహ్రు ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని ఆడబిడ్డల పెళ్లి రూ. 20 వేలు ఇస్తామని గత ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఫౌండేషన్ ద్వారా మొదటి కానుకను జగ్గంపేట మండలం జె కొత్తూరులోని నూతన వధూవరులకు తన తల్లిదండ్రులు, స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఎన్నికల ముందు జగ్గంపేట నియోజకవర్గంలోని ఆడబిడ్డకు వివాహ సమయంలో రూ.20 వేలు అందజేస్తామని హామీ ఇచ్చామని, ఆ హామీలో భాగంగా ఇది మొదటి కానుక అన్నారు. దీనికి నియోజక వర్గానికి చెందిన 18 ఏళ్ళు నిండిన ఆడబిడ్డలు అర్హులన్నారు. కులంతో కానీ, మతంతో కానీ సంబంధం లేదన్నారు. పెళ్లికి వారం రోజుల ముందు పెళ్లి కార్డు, ఆధార్ కార్డులతో దరఖాస్తు నింపి మాకు అందజేస్తే మా నాయకులు వచ్చి వివరాలు తెలుసు కొని, పెళ్ళిరోజున కానుకను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో మురారి గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్, టిడిపి నాయకులు ఎస్‌వివిఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, సాయి తేజ, జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వర రావు, శ్రీను, కేసిరెడ్డి శ్రీను, సాయి పాల్గొన్నారు.

అనుమతించిన చోటే నిమజ్జనం చేసుకోవాలి : సీఐ

విశాలాంధ్ర - ముమ్మిడివరం : గణపతి నవ రాత్రులు ముగించుకున్న భక్తులు అధికారులు అనుమతించిన ప్రదేశంలోనే నిమర్జనాలు చేసుకోవాలని ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. శనివారం ముమ్మిడివరం సర్కిల్ ఆఫీస్‌లో సిఐ మోహన్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగ నిమర్జనలు జరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అశ్లీల నృత్యాలు నిర్వహించకుండా ప్రశాంత వాతావరణంలో గణపతి నిమర్జనాలు జరుపుకోవాలని సూచించారు. వరద ఉధ్ధతిని దృష్టిలో పెట్టుకొని అధికారులు అను మతి ఇచ్చిన స్థలాలలోనే నిమజ్జనాలు జరు పాలని ముమ్మిడివరం సీఐ మోహన్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాట్రేనికోన ఎస్ఐ అవినాష్ ఉన్నారు.

వైభవంగా గణపతి నవరాత్రులు

విశాలాంధ్ర-దేవరపల్లి : దేవరపల్లి మెరక వీధి వినాయకుని ఆలయం వద్ద గణపతి నవరాత్రులు మహోత్సవంలో భాగంగా శనివారం లక్ష్మీ గణపతి హోమం అంగరంగ వైభవంగా జరిగింది. 8వ రోజు గణపతికి విశేష పూజలు గరికి పూజ నవగ్రహ పూజ సూర్యారాధన వివిధ పూజ కార్యక్రమాలను స్థానిక పురోహితులు పెదసనగంటి సాయిబాబు పెదసన గంటి శశికాంత్ శర్మ మరో ముగ్గురు రోహితులతో ఘనంగా నిర్వహించారు అనంతరం లక్ష్మీ గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. 18 మంది దంపతులు భక్తిశ్రద్ధలతో హోమంలో పాల్గొన్నారు పంచ లోహా గణపతికి వివిధ పండ్ల రసాలు పాలు పెరుగు నెయ్యి గంధం చెరుకురసం, పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. పురోహితులు పెదసనగంటి సాయిబాబు మాట్లాడుతూ గత 42 సంవత్సరాల నుండి మెరక వీధి వినాయకుని ఆలయం వద్ద క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మాధవరపు వెంకటరమణ సూరిశెట్టి నాని తోలేటి లక్ష్మణస్వామి సూరిశెట్టి బాలు సూరిశెట్టి రాంబాబు ఘంటా ప్రకాష్ మండపాటి వెంకటేష్ పిల్లా సతీష్ సూరిశెట్టి రాంబాబు దుగ్గిన సూర్య చంద్రం స్థానిక భక్తులు మహిళలు వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - చాగల్లు: తూర్పుగోదావరి జిల్లా స్థానిక చాగల్లు గ్రామంలో శనివారం గురుపూజోత్సవంలో భాగంగా విశ్రాంతి ఉపాధ్యా యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక స్టేట్ బ్యాంక్ మేనేజర్ కెపి నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలోని ఉద్యోగాలు సాధిస్తున్నారంటే వారి చదువే కారణమని, చదువు చెప్పిన విశ్రాంతి ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి గుర్తింపు గౌరవం కల్పించిన రాధాకృష్ణన్ ఆశయాలను నేటి ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలనీ కోరారు. సంఘం సభ్యులు రిటైర్డ్ ఏఎస్‌డబ్ల్యూ సాల్మాన్ రాజు సతీమణి శాంతి సుధ జ్ఞాపకార్థం ట్రస్ట్ ఆధ్వర్యంలో సంఘంలోని 20 మంది విశ్రాంతి ఉపాధ్యాయులను సత్కరించారు.

కాటవరంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - సీతానగరం: కాటవర గ్రామంలో ఉచిత వైద్య శిబిరం. మండలంలో గల కాటవర గ్రామంలో శనివారం అనూష హాస్పిటల్, శ్రీ సాయిరామ్ డెంటల్ హాస్పిటల్ ఇంప్లాంట్ సెంటర్, డా.అగర్వాల్ ఐ.హాస్పిటల్, డెల్టా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నా సేన నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా ప్రారంభించారు. వెంకటలక్ష్మి కూడా కొన్ని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఈ విధమైన ఉచిత వైద్య శిబిరాలు వల్ల పేద ప్రజలకు తమ గ్రామంలోనే ఆధునిక వైద్య సేవలు అందుతాయని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిట్టూరి రంగారావు, పోలిన కృష్ణ, గుడపాటి శ్రీనివాస్, గుడపాటి సురేష్‌బాబు, మద్దిపాటి చౌదరి, గుడపాటి జయరాం, కాట్రగడ్డ అబ్బులు, విజయ్ శంకర్, వైద్యులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ముగిసిన వేద 2కె24

విశాలాంధ్ర - గండేపల్లి : మండలం లోని సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో నిర్వహించిన జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ వేద-2కె 24లో భావి ఇంజినీర్లు సృజనకు పదును పెట్టి తయారు చేసిన పలు ఆవిష్కరణలు అబ్బురపరిచే విధంగా విజ్ఞానదాయకంగా ఉన్నాయి. ప్రపంచంలో ఈ చోట నుండైనా మీ ఇంటిలోని ఫ్యాన్, బల్బ్ తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు ఆపరేట్ చేసే విధంగా విద్యార్థులు తయారు చేసిన ఆవిష్కరణ, రానున్న రోజుల్లో మానవ వనరుల స్థానంలో రోబోలను వినియోగించు ఆవశ్యకతను రోబోల ఆవిష్కరణతో వివరించడం విజ్ఞానం అనేది అందరికీ ఉపయోగపడే విధంగా ఉండాలనే దృక్పథం తో ఆటో బ్రెయిలీ ప్రింటర్ ఆవిష్కరణతో కేవలం 6 బటన్‌లను వినియోగించి ఏ భాషలో నైనా ఈజీగా టైప్ చేసే మెషిన్ ఆవిష్కరణ తదితర నూతన మరియు అభివృద్ధి పరిచిన ప్రాజెక్ట్‌లో ఆదిత్య వేద 2కె 24ఎంతో విజ్ఞానదాయకంగా ముగిసింది. రాష్ట్ర నలుమూలల నుంచి 305 కళాశాలల నుంచి వచ్చిన 8073 మంది భావి ఇంజినీర్లు రూపొందించిన ఆవిష్కరణలు అబ్బురపరిచే విధంగా ఉన్నాయి. మొత్తం 10 బ్రాంచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన పేపర్, ప్రాజెక్ట్, పోస్టర్ ప్రజెంటేషన్‌లను పరిశీలించి వాటిలో అత్యుత్తమ వాటికి ప్రథమ, ద్వితీయ, తృతీ య బహుమతులుగా నగదు బహుమతులు రూ. 2000, రూ. 1500, రూ.1000 ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. అంతేకాకుండా ట్రెజర్ హంట్, క్విజ్‌తో పాటు పలు సాంస్కృతిక కార్య క్రమాలతో వేద విజయవంతంగా ముగిసిందని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ మేడపాటి శ్రీని వాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్ డా ఎస్ రమాశ్రీ, రిజిస్ట్రార్ డా జి సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ డా రమేష్ ఆదిరెడ్డి, వేద 2కె 24 కో ఆర్డినేటర్ వి సత్యనారాయణ, వివిధ విభాగాల డీన్‌లు విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

విశాలాంధ్ర – కాకినాడ : ఆధునిక కాలంలో హిందీ తప్పనిసరిగా నేర్చుకోవాలని ఎయిమ్స్ పాఠశాల కరస్పాండెంట్, హిందీ పండిట్ వికే రఘు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగ సభ హిందీని జాతీయ భాషగా గుర్తిస్తూ తీర్మానించిన సందర్భంగా దేశవ్యాప్తంగా హిందీ భాషా దినోత్సవం జరుగుతుందని అన్నారు. దేశంలో ఎక్కువ జనాభా మాట్లాడే భాషగా హిందీని రాజభాషగా గుర్తించడం జరిగిందన్నారు. ఇది సరళమైన, సులభమైన భాష అని రఘు తెలిపారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో రఘును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, రేలంగి బాపిరాజు, ప్రసాద్ నాయుడు, మీనాక్షి, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం

విశాలాంధ్ర – కాకినాడ : స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాలలో కాకినాడ ఐడిఏ సభ్యుల ఆధ్వర్యాన డా చిట్ల కిరణ్ విద్యార్థులకు ప్రథమ చికిత్స ఎలా చేయాలి మరియు స్పృహ కోల్పోయిన వ్యక్తికి సిపిఆర్ ఎలా చేయాలి అని మానవ మోడల్ మీద అందరికీ అర్థం అయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా డా. చిట్ల కిరణ్ మాట్లాడుతూ ప్రథమ చికిత్సపై అవగాహన పెంచడానికి ప్రజలకు క్లిష్టమైన సమయాలలో ప్రాణాలను రక్షించే నైపుణ్యాలను నేర్పడానికి ప్రపంచవ్యాప్తంగా సిపిఆర్ పైన అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. ప్రథమ చికిత్స అందరూ నేర్చుకుంటే ఆపదలలో ఉన్న వారికి ప్రాణాలను కాపాడుతుందని తక్షణ ప్రథమ చికిత్స అందించడం వలన గాయాలు ప్రాణాంతకంగా మారకుండా నిరోధిస్తుంది అని ఇది మనుగడ అవకాశాలను గణనీయంగా పెంచుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడం భద్రతను ఎలా అందించాలనే దానిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి వైద్యులందరూ పాటుపడాలన్నారు. కాకినాడ ఐడిఏ అధ్యక్షుడు డా నాగేంద్ర, డా సిరాజ్, డా పద్మావతి, భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం

విశాలాంధ్ర – ఆలమూరు : లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొంద వచ్చని ఆలమూరు ఇంచార్జ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కే నాగేశ్వరరావు నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఆలమూరులో స్థానిక కోర్టు ఆవరణము నందు నిర్వహించిన లోక్ అదాలత్‌ను ఆయన ప్రారంభించారు. 64 కేసులను పరిష్కరించారు. వివిధ కేసులు ద్వారా వచ్చిన సుమారు రూ.65 లక్షలు కక్షిదారులకు ముట్టాయి. లోక్‌అదాలత్ తీర్పు అంతిమతీర్పు అని దీని ద్వారా కేసులను పరిష్కరించుకుని సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జొన్నపల్లి సత్యనారాయణ, పిపి వి.శ్రీరాములు, బెంచ్ మెంబర్లు బివి ప్రసన్న, చల్లా సతీష్, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గణేష్ కుటుంబానికి వైసీపీ రూ.5 లక్షలు సాయం

విశాలాంధ్ర – పెదపూడి : ఇటీవల అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీ దుర్ఘటనలో మృతి చెందిన బిక్కవోలు నివాసి కొప్పర్తి గణేష్ భార్య అరుణకుమారికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సమకూర్చిన రూ.5 లక్షలు చెక్కును శనివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన శాఖ అధ్యక్షులు జక్కంపూడి రాజా అందజేశారు. సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, సత్తి రామకృష్ణా రెడ్డి, బిక్కవోలు గ్రామ ఉపసర్పంచ్ జంగా మురళీకృష్ణ రెడ్డి, బిక్కవోలు మండలం ఎంపీపీ బుద్దాల కన్నా రావు, మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ బొడ్డు ముత్యాలరావు, కాపవరం, రంగాపురం సర్పంచ్లు రమణ, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం : ఎమ్మెల్యే ముప్పిడి

విశాలాంధ్ర – కొవ్వూరు : మానవతా దృక్పథంతో వరద బాధితులకు సహకారం అందించేందుకు స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావడం సంతోషదాయకమని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని వర్తక వ్యాపారస్తులు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు విరాళాలను శుక్రవారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు అందజేశారు. పట్టణంలోని రైస్ అండ్ కిరానా మర్చంట్ అసోసియేషన్ సభ్యులు రూ.30 వేల, మహాత్మా గాంధీ క్లాత్ అండ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు రూ.25 వేల, జ్యువలరీ అసోసియేషన్ సభ్యులు రూ.50వేల అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి మాట్లాడుతూ విజయ వాడ వరద బాధితులకు బాధితులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రజలు అండగా ఉంటూ విరాళాలు అందించడం సంతోషదాయకమని స్వచ్ఛందంగా విరాళాలు అందించడంలో ముందుకు వచ్చిన సంస్థలకు సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం టీడీపీ ద్విసభ్య కమిటీ సభ్యులు రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు శివ రామకృష్ణ కొవ్వూరు మండల పరిషత్ అధ్యక్షులు నారాయణ, మహాత్మా గాంధీ క్లాత్ మర్చంట్ అసోసియేషన్, రైస్ అండ్ కిరాణం మర్చంట్ అసోసియేషన్, జ్యువెలరీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్‌చే అన్న సంతర్పణ

విశాలాంధ్ర – జగ్గంపేట : స్థానిక గోకవరం రోడ్డులోని శ్రీ లక్ష్మి గణేష్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శనివారం అన్న సంతర్పణ నిర్వహించారు. ఆటో స్టాండ్ వద్ద గణేష్ నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద అన్నదానం చేయడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

ముగిసిన పోలీ టెక్ ఫెస్ట్ -2కె 24

విశాలాంధ్ర – గండేపల్లి : సురంపాలెం ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలు నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేద టెక్ ఫెస్ట్ నేటితో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ప్రిన్సిపాల్ ఎస్‌టివిఎస్ కుమార్ మాట్లాడుతూ వివిధ విభాగాల్లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను అభినందించి విజేతలకు బహుమతి ప్రదానం చేసారు. ఈ పోలి టెక్ ఫెస్ట్‌కి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1000 మంది విద్యార్థులు హాజరైనట్టు తెలిపారు.

ఆత్రేయపురం ఎస్ఐగా రాము

విశాలాంధ్ర – ఆత్రేయపురం : ఆత్రేయపురం ఎస్ఐగా ఎస్ రాము బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర – సామర్లకోట : ఏలేరు కాలువ ఉధృతితో వరద ముప్పుకు గురైన బాధితులకు సామర్లకోట మండలం హుస్సేనపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో శనివారం నిత్యవసర సరుకులను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప చేతుల మీదుగా పంపిణీ చేశారు. హుస్సేన్ పురం గ్రామ యువత, గ్రామ ప్రజల సహకారంతో వరద ముంపు గురై ఇబ్బందులు పడుతున్న వారిని ఆదుకునే కార్యక్రమంలో భాగంగా తమ వంతు సహకారంగా బియ్యం కిరాణా సరుకులును అందజేయడం జరిగిందని చల్లా బుజ్జి పేర్కొన్నారు. టిట్కో గృహాల్లో ఉన్న సుమారు 150 కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ పురం గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నాగా సామర్లకోట తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో కేసులు సత్వర పరిష్కారం



విశాలాంధ్ర – కొవ్వూరు : రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుచున్న జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా కొవ్వూరు మండల న్యాయసేవ సంస్థ ఆధ్వర్యంలో శనివారం కోర్ట్ ఆవరణలో పెండింగ్ ప్రీ లిటిగేషన్ కేసులపరిష్కార నిమిత్తం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. లోక్ అదాలత్‌లో 2 బెంచ్‌లను ఏర్పాటు చేశారు. 1వ బెంచ్‌కు సీనియర్ సివిల్ జడ్జి జి.వి.యల్.సరస్వతి న్యాయవాదిగా టి.ప్రభాకరరావు వ్యవహరించారు. 2వ బెంచ్‌కు క్రిమినల్ కేసుల నిమిత్తం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీ జి.సాయి కృష్ణ, అడ్వొకేట్‌గా ఎం.గోపి వ్యవహరించారు. న్యాయ వాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు 47 క్రిమినల్ కేసులు 60 ప్రీలిటిగేషన్ కేసులు మొత్తం 154 కేసులు రాజీ అయ్యాయి.

వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర – జగ్గంపేట, కిర్లంపూడి : ముంపుకు గురైన బాధితులు వ్యాధుల భారిన పడకుండా చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని కోరారు. శనివారం ఆయన డిఎమ్‌హెచ్‌ఓను కలిశారు. ఏలేరు వరదల కారణంగా కిర్లంపూడి మండలంలోని రాజుపాలెం, ముక్కొల్లు, వీరవరం, ఎస్.తిమ్మాపురం, రామచంద్రపురం, గోనెడ, పాలెం, శృంగారాయనిపాలెం, భూపాలపట్నం రామకృష్ణాపురం గ్రామాలు నీట మునిగిపోయాయన్నారు. ఆ గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అన్ని గ్రామాలలో మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని కోరారు. అలాగే మండలంలోని వైద్య ఆరోగ్య అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఆయా గ్రామాలలో ఆరోగ్య సమస్యలను తెలుసుకుని తక్షణమే సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వైద్యసిబ్బంది గ్రామాలలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

సెయింట్ ప్యాట్రిక్స్ అకాడమీలో ఓనం వేడుకలు

విశాలాంధ్ర – రావులపాలెం : రావులపాలెం సెయింట్ ప్యాట్రిక్స్ అకాడమీలో ఓనం వేడుకలు అకాడమీ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ మను మాథ్యూ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. అకాడమీ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ మను మాథ్యూ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో జరుపుకునే పండుగలలో ఓనం ఒక ప్రముఖమైన పండుగ, కేరళలో మలయాళ మాసం సింగంలో వచ్చే వరి కోత పండుగ. అకాడమీ కమ్యూనిటీ లీడర్ రెవరెండ్ బ్రదర్ సెలెక్స్ అరుణ్ మాట్లాడుతూ పండుగలు అనేవి ప్రజల మధ్య ఐక్యతను ఆనందాన్ని కలుగజేస్తాయన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సాంప్రదాయ వేషధారణలను ప్రదర్శించారు. అకాడమీ కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

జనసంద్రంగా వాడపల్లి దివ్య క్షేత్రం

విశాలాంధ్ర – ఆత్రేయపురం : మండల కేంద్రంలోని వాడపల్లి గ్రామంలోని స్వామివారి గోవింద స్వరాలతో మార్మోగిన చందన వెంకన్న క్షేత్రం కోనసీమ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కలియుగ వెంకటేశ్వరస్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న వాడపల్లి క్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్ర నలుదిక్కుల నుండి భక్తులు తరలివచ్చి ఏడువారాల వెంకన్నను దర్శించుకున్న దివ్య ఆశీస్సులు పొందుతున్నారు. స్వామివారి ఆలయ సన్నిధిలో ఐశ్వర్య లక్ష్మీ హోమం అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందు తలెత్తకుండా తగు ఏర్పాటు చేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ బి కిషోర్ కుమార్ తెలిపారు. శనివారం ఒక రోజే రూ.26,28,496 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి కిషోర్ కుమార్

పాలసీలు ముగింపును సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - రాజానగరం : ఈనెల 30తేదీ నుండి భారత భీమా (ఎల్ఐసి) సంస్థకి చెందిన పాలసీలు ముగింపు చేస్తున్నారని, ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎల్ఐసి రూరల్ బ్రాంచ్ మేనేజర్ డి.ఎస్.వి.సూర్య నారాయణ అన్నారు. మండల కేంద్రమైన రాజా నగరంలో భీమా సంస్థ రూరల్ బ్రాంచ్ ఏజెంట్లతో జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఐఆర్డిఎ (ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా) నిబంధనలు ప్రకారం ప్రతి ఐదు ఏళ్లకు ఒకసారి భీమా పాలసీలు ప్లాన్స్ మార్పు చెందుతాయని చెప్పారు. దీనిలో భాగంగా డిసెంబర్ 2013లో పాలసీలు క్లోజ్ చేసి నట్లు గుర్తు చేశారు. ప్రస్తుత సెప్టెంబర్ నెలాఖరుకి క్లోజ్ అవుతున్నాయన్నారు. రూరల్ బ్రాంచ్ డెవలప్మెంట్ అధికారి వై.కాశీవర ప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ నుండి నూతన పాలసీలు వస్తున్నాయి, ప్రీమియం పెరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఎల్ఐసి ఏజెంట్లు జీఎంవి రమణ, యర్రగుంట శివ ప్రసాద్, దొడ్డ శ్రీనివాస్, రాపాక మోషే, కోనేటి సత్యనారాయణ, ఎల్.ముత్యాలు, కె. లోవ రాజు ఏజెంట్లు పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన దవులూరి

విశాలాంధ్ర - సామర్లకోట : పెద్దాపురం నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దవులూరు దొరబాబు సామర్లకోటలో పలువురిని పరామర్శించారు. ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న 11వ వార్డు కౌన్సిలర్ నమ్మి సూర్య దుర్గ భర్త నమ్మి శ్రీనివాస్‌ను, 20వ వార్డు కౌన్సిలర్ చిట్టిమాని రాఘవ శ్రీను కుమారుడు వీరేంద్రను పరామర్శించారు. ఈ సందర్భంగా దొరబాబు వెంట వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అయ్యరక విభాగం అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఉబా జాన్ మోజెస్, గంగిరెడ్డి కృష్ణ మూర్తి, నమ్మల రావు, మేక శ్రీను, కౌన్సిలర్ జట్ల మోహన్, కౌన్సిలర్ సేపేని సురేష్, రెడ్నం దొరబాబు, పెండ్యాల అబ్బు, జలంధర్, పుట్టా సూరిబాబు, బందారు వీరబాబు తదితరులు ఉన్నారు.

వర్గీకరణను అడ్డుకోవడానికి యువత ముందుకు రావాలి

విశాలాంధ్ర - రాజోలు : రాజ్యాంగ వ్యతిరేకమైన ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి మాల యువత ముందుకు రావాలని రాజోలు మండల మాల న్యాయపోరాట సమితి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జేఏసీ అధ్యక్షులు మట్టా సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. రాజోలు శనివారం జరిగిన అత్యవసర జేఏసీ సమావేశంలో మట్టా సురేష్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి ఎస్సీ వర్గీకరణపై రాష్ట్రాలకు అధికారం ఇస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై దేశంలోనున్న ఎస్సీ సామాజిక వర్గంలో తీవ్రమైన గందరగోళం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల ఉపాధ్యక్షులు మందపాటి మధు, ట్రెజరర్ చింతా మధుకుమార్ కోర్ కమిటీ సభ్యులు బత్తుల జనార్ధనరావు, చిలకపాటి శ్రీధర్, బత్తుల మురళీకృష్ణ, ఇంజేటి రఘు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 71 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు కోర్టు కాంప్లెక్స్‌లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో మొత్తం 71 కేసులు పరిష్కరించామని సీనియర్ సివిల్ జడ్జీ ఎమ్ ప్రమీలరాణి తెలిపారు. రెండు బెంచ్లు ఏర్పాటు చేయగా మొదటి బెంచ్‌కు సీనియర్ సివిల్ జడ్జీ ఎమ్ ప్రమీలరాణి, అడ్వకేట్, మెంబరుగా జి రజిత, 2వ బెంచ్‌కు జూనియర్ సివిల్ జడ్జీ కె హిమబిందు, అడ్వకేట్ మెంబరుగా వై లక్ష్మీసుధ వ్యవహరించారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో 7 సివిల్ కేసులు, 36 క్రిమినల్ కేసులు, 20 బిఎస్ఎన్ఎల్, 8 బ్యాంకు ప్రిలిటిగేషన్ కేసులు మొత్తం 71 కేసులు పరిష్కారించామని తెలిపారు.

విద్యార్థి జీవితంలో విద్య ఎంతో కీలకం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : శనివారం శాసనసభ్యులు వాసు, స్థానిక నాయకులు అధికారులతో కలిసి లాలా చెరువు మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల సందర్శించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యసాధనలో పరిపూర్ణత చెంది ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు విద్య ఎంతో కీలకమని ఆ దిశగా విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసాన్ని పూర్తిచేయాలన్నారు. విద్యార్థి ఏ రంగంలో రాణించాలన్నా మంచి నైపుణ్యత అవసరమన్నారు. పదిమందితో మాట్లాడటం, కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకోవడం, సబ్జెక్టు మీద అవగాహన పెంచుకోవడం అనేవి విద్యార్థి దశలో తప్పనిసరి అన్నారు. పేద విద్యార్థి విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి సమాజాభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందించాలని సూచించారు. ప్రస్తుతం విద్యార్థి దశలోనే పోటీతత్వం పెరిగిందని ఆ దిశగా డిజిటల్ ఎడ్యుకేషన్ విధానంతో పాటు కంప్యూటర్ నాలెడ్జ్ కూడా నైపుణ్యతను సాధించాలన్నారు. శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు విద్యార్థిని విద్యార్థులతో క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, పాఠ్యాంశాలు బోధన, టాయిలెట్స్, ప్లే గ్రౌండ్స్, టీచర్స్ బోధన విధానం, మధ్యాహ్న భోజనం, లైటింగ్,. పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ సరఫరా వంటి అంశాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించి ఉపాధ్యాయులు సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే, ఆ సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.

గణపతి లడ్డూ వేలం

విశాలాంధ్ర - అమలాపురం: అమలాపురం బులియన్ మార్కెట్ లోని షారాబుల గణపతి పందిరిలో ఆదిగణపతి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన మహాలడ్డూ వేలం పాట సంఘ సభ్యులు అంతా కలిసి శనివారం నిర్వహించారు. 39 వేల 900 రూపాయలకి హెచ్చు పాట దారుడుగా బంగారం వ్యాపారి శ్రీ కామాక్షి జువెలరీస్ అధినేత వీర్ని శేషు ఆ మహా లడ్డూని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం బంగారం వెండి డైమండ్స్ వర్తక సంఘం అధ్యక్షులు మెడిచర్ల త్రిమూర్తులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్య వరప్రసాద్, బులియన్ సెక్రటరీ రాయుడు నానీ, చింతలపూడి సత్తిబాబు, వాసిరెడ్డి ఈశు, చవ్వాకుల కృష్ణ, మద్దింశెట్టి ప్రసాద్, రవణం శుభాకర్, అనుపోజు శ్రీను, యర్రంశెట్టి మూర్తి, రవణం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక పాడుబడిన వైఆర్‌సి క్వార్టర్స్ పొదల్లో గుర్తుతెలియని మృతదేహం కలకలం రేపింది. ఈ మేరకు స్థానిక ఎస్సై రామలింగేశ్వరరావు తెలిపిన వివరాలు శనివారం ఉదయం ఏలేరు జలాశయంకు వెళ్ళే దారిలో ఏలేరు ప్రాజెక్టుకి సంబంధించిన పాడుబడిన క్వార్టర్స్ ఏరియాలో ఊరు, పేరు తెలియని గుర్తుపట్టలేని స్థితిలో సుమారు 50 నుండి 60 సంవత్సరాల వయసున్న మహిళ చనిపోయి ఉందని, గుర్తు పట్టలేని విధంగా పాడైపోయి ఉందని, మృతురాలు ఆకు పచ్చరంగు చీర, ఎరుపు రంగు జాకెట్టు ధరించి ఉన్నట్లు, మృతుని వివరాలు తెలియరాలేదని ఏలేశ్వరం-3 విఆర్ఓ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి, మృతురాలి ఆచూకీ కోసం ధర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే మృతురాలి ఆచూకీ ఎవరికైనా తెలిసిన యెడల సమీప పోలీస్ స్టేషన్ నందు తెలియపరచాలని లేనిచో ఈ క్రింది ఫోన్ నంబర్లకు సిఐ ప్రత్తిపాడు 9440796530, ఎస్సై ఏలేశ్వరం 9440904835, బి.మాణిక్యం (రైటర్) 9493272159 తెలపాలని అన్నారు.

ఘనంగా హిందీ దివాస్ వేడుకలు

విశాలాంధ్ర-దేవరపల్లి : దేవరపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం హిందీదివాస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు హిందీ కవితలు హిందీ పద్యాలు రచించారు. ప్రీ ప్రైమరీ జోనల్ ఇన్చార్జి షమ్మీ ప్రైమరీ జువెలరీ ఇన్చార్జి కవిత విద్యార్థులకు హిందీ ఉపయోగాలు వివరించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ కిషోర్ మాట్లాడుతూ హిందీ జాతీయ భాషని హిందీ నేర్చుకుంటే భారత దేశంలో ఎక్కడైనా తిరగవచ్చునని అన్నారు ముఖ్యంగా హిందీ భాష విశిష్టతను ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ మాతృభాషతో పాటు హిందీ భాష కూడా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హిందీలో కవితలు పద్యాలు రాశారు జోనల్ ఇన్చార్జి పార్థసారథి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన

విశాలాంధ్ర - మామిడికుదురు : తాటిపాక గ్రామంలోని శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా 8వ రోజు ఉదయం 11 గంటల నుంచి భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ అన్న సమారాధనలో సుమారు 4000 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో మహిళా భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండ ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేసి అన్న ప్రసాదాలను అందించారు. అనంతరం స్వామివారి లడ్డు వేలంపాట నిర్వహించారు.

108 కిలోల లడ్డూ వేలం

విశాలాంధ్ర - దేవరపల్లి: దేవరపల్లి మెరక వీధిలో గల శ్రీ వినాయకుని ఆలయంలో గణపతి నవరాత్రుల మహోత్సవంలో భాగంగా 108 కిలోల లడ్డూను ఆత్మల సత్తిబాబు అందజేశారు. ఉత్సవాలలో లడ్డుకు పూజలు నిర్వహించారు. లడ్డును పాట వేయగా జనసేన నేత దుగ్గిన లీలా కృష్ణ గంగాధర నాయుడు చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పచ్చ రాంగోపాల్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరున రూ.63 వేలం పాడారు. ఈ లడ్డును శనివారం ఊరేగింపుగా తీసుకుని వెళ్లారు. కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి డి సువర్ణ రాజు జనసేన నేతలు చప్పటి శివ నాగ ప్రసాద్ సూరిశెట్టి బాలు కంబాల సత్తిబాబు మాధవరపు వెంకటేశ్వరరావు పసుపులేటి శివనాగ ప్రసాద్ జాజిమొగ్గల శ్రీనివాస్ దుగ్గిన లీలా కృష్ణ గంగాధర నాయుడు తదితరులు పాల్గొన్నారు ఆలయ కమిటీ సభ్యులు లడ్డును అప్పగించారు.

విద్యార్థులకు ఉచితంగా బస్ పాస్‌ల పంపిణీ

విశాలాంధ్ర - పెరవలి : పెరవలి మండలం కాకరపర్రు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థిని విద్యార్థులకు శనివారం కోస్టల్ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చిలుకూరి రామకృష్ణ ఆర్థిక సహాయంతో తణుకు డిపో వారు ఉచిత బస్ పాస్‌లను అందించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండూరి శ్రీరామ చంద్రమూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు జేమ్స్ తణుకు డిపో ఉద్యోగి ములగాల వెంకట రత్నం పాల్గొన్నారు. డిపో మేనేజర్ సప్పా గిరిధర్ కుమార్ మరియు ప్రధానోపాధ్యాయులు దాత చిలుకూరి రామకృష్ణకు అభినందనలు తెలిపారు.

ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, డోర్ నెం. 2-132, రావులమ్మ పేట, గోపవరం గ్రామ కాపురస్తులు (లేటు) దోనిపాటి అర్జన్న మనవడు లోకేష్ వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా తాతగారైన దోనిపాటి అర్జన్న, తండ్రి పెద రాజయ్య, రావులమ్మపేట, గోపవరం గ్రామంలో మా ఇంటిదగ్గర ది. 17-4-1992 సం॥లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల 10 రోజులలో తెలియజేయగలరు.

దోనిపాటి లోకేష్, తండ్రి కనకయ్య, డోర్ నెం. 2-132, గోపవరం గ్రామం, ఉప్పలగుప్తం మండలం, సెల్ : 6304082995.

బేసిక్ ఇంజనీరింగ్ స్కిల్‌పై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో అల్యూమ్ని ఆడిటోరియంలో శనివారం ఉదయం ఐఐఐపి& టి డైరెక్టరేట్, పైడా గ్రూప్ ఆఫ్ కాలేజెస్ సంయుక్త ఆధ్వర్యంలో 'బేసిక్ ఇంజనీరింగ్ స్కిల్స్' అనే అంశంపై విద్యార్థులకు ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా, విశిష్ట అతిథిగా రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, అతిథులుగా ఖతార్‌లోని ORYXGTL కంపెనీ సీనియర్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్, విజ్ఞేశ్వరంలోని రెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా రేఖపల్లి శ్రీనివాస్, పైడా విద్యాసంస్థల సెక్రటరీ పైడా సత్య శ్రీరామ్‌లు పాల్గొనగా ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ బిటి కృష్ణ కన్వీనర్‌గాను, పైడా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆర్&డి డైరెక్టర్ డా పి వంశీకృష్ణ రాజా కో-కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి

మురళీకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంజనీర్‌గా ఉన్నతంగా ఎదగడానికి విశ్లేషణాత్మక ఆలోచన, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్యలను పరిష్కరించడంలో నైపుణ్యం, సాంకేతిక నైపుణ్యాలు, సమిష్టి కృషి వంటి అంశాలు ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశిస్తూ తమ కలలను సాకారం చేసుకుని బంగారు భవిష్యత్తుగా రూపుదిద్దుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుందన్నారు. భవిష్యత్తులో యువ శాస్త్రవేత్తలుగా, ఇంజనీర్లుగా సమాజానికి ఉపయోగపడే శక్తిగా తయారవ్వాలని సూచించారు. ఐఐఐపిటి డైరెక్టర్ ప్రొ బిటి కృష్ణ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను జెఎన్‌టియుకె అనుబంధ కళాశాలల్లో నిర్వహించడంలో భాగంగా నేడు పైడా విద్యాసంస్థల విద్యార్థులకు బేసిక్ ఇంజనీరింగ్ స్కిల్స్ అను అంశంపై సదస్సు నిర్వహించామన్నారు. అనంతరం అతిథులు విద్యార్థులకు ఇంజనీరింగ్ స్కిల్స్‌పై పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ వి రవీంద్రనాథ్, పైడా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డిప్యూటీ డైరెక్టర్ కె రవీంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ డా సూర్య ప్రకాశ్, వైస్ ప్రిన్సిపాల్ కె రవికుమార్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జకార్ రాజు చారిటబుల్ ట్రస్ట్ సేవలు అమోఘం

ఎమ్మెల్యే ఆనందరావు

విశాలాంధ్ర - అమలాపురం : ఉప్పలగుప్తం మండలం, సింగరాయపాలెం గ్రామంలో జంపన సూర్యనారాయణ రాజు మెమోరియల్ జకార్ రాజు చారిటబుల్ ట్రస్ట్ ఆర్గనైజర్ లయన్ జంపన సుమన్ వర్మ జన్మదిన సందర్భంగా అమలాపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ వారి పర్యవేక్షణలో మెగా ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు హాజరయ్యారు. లయన్ జంపన సుమన్ వర్మ మాట్లాడుతూ ఇకనుండి పరిసర గ్రామాల్లో ఎటువంటి మెడికల్ సహాయం కావాలన్నా జకార్ రాజు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించి ఉచిత సేవలందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జకార్ రాజు చారిటబుల్ ట్రస్ట్ సేవలను ఎంఎల్ఏ ఆనందరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి నల్లా స్వామి, ఉప్పలగుప్తం మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అశెట్టి ఆదిబాబు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ వేణుగోపాలరావు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లి వినాయకుడికి కేంద్ర మంత్రి పూజలు

విశాలాంధ్ర - అమలాపురం, అయినవిల్లి : కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ కుటుంబ సమేతంగా శనివారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి దర్శనానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా శాలువాతో సన్మానించారు. మంత్రిని గౌరవార్థం అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనంద రావు, కేంద్ర మంత్రి వర్మను ఉదయం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. మంత్రి చండీయాగం అభిషేకం కుటుంబ సమేతంగా నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు

ఆర్‌వి నాయుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, పి.గన్నవరం అసెంబ్లీ కన్వీనర్ చీకురుమెల్లి వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దూరి రాజేష్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాసిన పనీంద్ర, మెడికల్ సెల్ జిల్లా కన్వీనర్ కాళ్లకూరు గోపికృష్ణ, అమలాపురం అసెంబ్లీ కో కన్వీనర్ అడపా శ్రీను, బిజెపి జిల్లా కోశాధికారి గ్రంధి నానాజీ, యనమదల వెంకటరమణ, టీ కొత్తపల్లి మండల బిజెపి అధ్యక్షులు కే.శ్రీను, శ్రీరామ చంద్రమూర్తి, రాష్ట్ర మత్స్యశాఖ సెల్ నాయకులు పరమేష్ పాల్గొన్నారు.

తాటిపాకలో భారీ అన్నసమారాధన

విశాలాంధ్ర - రాజోలు : తాటిపాక గ్రామంలోనీ శ్రీ రామ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా 8వ రోజు ఉదయం 11 గంటల నుంచి

భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ అన్న సమారాధనలో సుమారు 4000 మంది భక్తులు పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాలను స్వీకరించారు. శ్రీ రామ యూత్ ఆధ్వర్యంలో మహిళా భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండ ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేసి అన్న ప్రసాదాలను అందించారు. అనంతరం స్వామి వారి లడ్డు వేలం పాట నిర్వహించారు.

వృద్ధ దంపతుల మృతి

కాఫీ పొడి అనుకొని గుళికల మందు సేవించిన భార్యాభర్తలు

విశాలాంధ్ర - రాజానగరం : కాఫీ సేవించిన అనంతరం కానరాని లోకాలకు చేరుకొన్న వృద్ధ దంపతులు మరణ వార్తతో పల్లకడియం గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. మరణంలో సైతం వీడని బంధంగా ఉన్నారని బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ దారుణానికి సంబంధించి రాజానగరం పోలీసులు సోమవారం తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని పల్లకడియం గ్రామానికి చెందిన వెలుచూరి గోవిందు (70), వెలుచూరి అప్పయమ్మ (64) కాఫీ పొడి అని భావించి గుళికలు మందు కలుపుకొని కాఫీ సేవించారన్నారు. అపస్మారక స్థితిలోకి చేరుకున్న వారిని కుటుంబ సభ్యులు సహకారంతో చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. దీంతో వెలుచూరి గోవిందు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారన్నరు. చికిత్స పొందుతున్న అప్పయమ్మ అందించిన మరణ వాంగ్మూలం ప్రకారం రెండు రోజులు క్రితం తమ ఇంటి ప్రాంగణంలో గుళికలు ప్యాకెట్‌ను కోతి జారవిడిచినట్లు చెప్పారు. దంపతులకు కళ్ళు సరిగ్గా కనపడకపోవడంతో ఆ ప్యాకెట్‌ను కాఫీ పొడి అని భావించి ఈ నెల 13న పాలల్లో కలుపుకొని సేవించడంతో అపస్మారక స్థితిలోకి చేరుకున్నారన్నారు. ఊర్లోనే ఉంటున్న గోవిందు కుమార్తె కి సమాచారం రావడంతో ఇంటికి చేరుకుని జరిగిన ఉదాంతాన్ని పరిశీలించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. దీంతో చికిత్స పొందుతూ వృద్ధ దంపతులు కనుమూసినట్లు వైద్యులు ధృవీకరించినట్లు చెప్పారు. వారికి ఐదుగురు సంతానం ఉన్నట్లు చెప్పారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ మేరకు మృతుడు కుమార్తె కోటిపల్లి వెంకట లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఎం.వెంకట రేవతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

16న సిపిఐ నాయకులు గొల్లపల్లి మల్లికార్జున వర్ధంతి

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : ఉపాధ్యాయ ఉద్యమ నేత దివంగత సిపిఐ నాయకుడు గొల్లపల్లి మల్లికార్జున చారి వర్ధంతి సభ నెల 16వ తేదీ సోమవారం లక్కవరంలోని మల్లికార్జున చారి మాస్టర్ స్వగృహం నందు జరుగుతుందని సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జెవి రమణ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బి.కే.యం.యు.జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు, ప్రజానాట్యమండలి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు సబ్బి కనకరావు, సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు,ఏపి జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ ఆర్ కృష్ణ బాబు, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి బుల్లినేని నాగార్జునసాగర్, ఇంకా పలువురు కవులు కళాకారులు మల్లికార్జున చారి మాస్టర్ అభిమానులు, ఆయన కుటుంబ సభ్యులంతా హాజరవుతారని తెలిపారు.

ఏచూరి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

విశాలాంధ్ర - ఏలూరు : ది ఏలూరు టౌన్ ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎంతో ఉన్నత కుటుంబంలో పుట్టి వామపక్ష భావజాలం వైపు ఆకర్షితులైన సీతారాం ఏచూరి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షునిగా పనిచేసి అంచెలంచెలుగా సిపిఎం పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయి వరకు ఎదిగారని కొనియాడారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా మూడో సారి పనిచేస్తూ మరణించడం సిపిఎం పార్టీతో పాటు వామపక్ష ఉద్యమానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆయన మరణానికి సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి అడపా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కర్రి ఈశ్వరరావు, కమిటీ సభ్యులు గుమ్మళ్ల వెంకట సూర్యనారాయణ, సయ్యద్ చోటే, షేక్ జుల్పీ, మాజీ ఉపాధ్యక్షులు పల్లా అప్పారావు, అసోసియేషన్ సభ్యులు ఉప్పులూరి హేమ శంకర్, పర్వేజ్, షఫీ తదితరులు పాల్గొన్నారు.